క్లుప్తంగా

30 పడకల ఆస్పత్రి నిర్మించాలి



బీబీపేట: బీబీపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా పునర్నించాలని కోరుతూ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుతారి రమేష్ అధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి కోసం పలు విషయాలను ఆయనతో చర్చించారు. బీబీపేట ప్రధాన రహదారిపై సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, మండల పశువైద్యశాల కోసం భవన నిర్మాణాన్ని చేపట్టాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మహేష్, సలీం, సత్తయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

క్షయవ్యాధిని అదుపులో పెట్టొచ్చు



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : క్షయవ్యాధి లక్షణాలు గుర్తిస్తే అదుపులో పెట్టొచ్చని ఐఎస్ఆర్డీ స్వచ్ఛంద సంస్థ సమన్వయ కర్త రాజేందర్ రావు అన్నారు. ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా ఆదివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన సమావేశం నిర్వహించారు. సామాజిక రంగాలు, మనలో ప్రతి ఒక్కరు ఒక అడుగు ముందుకు వేసి వ్యాధిని అంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎస్ఆర్డీ ప్రతినిధులు రవళి, రఘునాథ్ రావ్, శివాజీరావు, విఠల్ రావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి



భిక్కనూరు : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గాలి అనిల్‌కుమార్‌ను గెలిపించి తెలంగాణ సత్తా చాటాలని మున్నురుకాపు సంఘం జిల్లా కార్యవర్గసభ్యుడు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు, రాజంపేట సింగిల్ విండో వైస్‌చైర్మన్ అంద్యాల రమేష్ అన్నారు. ఆదివారం మండలంలోని జంగంపల్లి గ్రామంలో మున్నురుకాపు సంఘం ప్రతినిధుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో జంగంపల్లి మున్నురుకాపు సంఘం ప్రతినిదులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేస్తా



పెద్దకొడప్‌గల్(జుక్కల్) : కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నూతన మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డికి కార్యకర్తలు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బస్వారాజ్ దేశాయ్, సంతోష్, విఠల్, సాయి రెడ్డి, కాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నియామకం



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండలం గోపాల్‌పేట గ్రామ కమిటీ కాంగ్రెస్ అధ్యక్షుడిగా శేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్‌గౌడ్ ఆదివారం తెలిపారు. గ్రామ కమిటీతో పాటు అనుబంధ కమిటీలకు కూడా అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా విక్రమ్, బీసీ సెల్ అధ్యక్షుడిగా రాజు, మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఖలీం, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా బాబును ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

జహీరాబాద్‌ను బీఆర్ఎస్ కైవసం చేసుకోవాలి



రాజంపేట : రానున్న పార్లమెంటరీ ఎన్నికల్లో జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ను గెలిపించాలని రాజంపేట మాజీ ఎంపీటీసీ ఆమిదాల రమేష్ అన్నారు. ఆదివారం తలమడ్ల గ్రామంలో మన మున్నూరు కాపు కుల బాంధవులను కలిసి గాలి అనిల్ కుమార్ గెలిపించాలని కోరారు.



లింగంపేటలో కామదహనం కార్యక్రమంలో పాల్గొన్న పద్మశాలి సంఘం సభ్యులు



దోమకొండలో..



బీబీపేటలో..



పట్టణంలోని కాకతీయనగర్‌లో..



ఎల్లారెడ్డి మండలం సోమారంపేట్‌లో..

అంబరాన్నంటిన హోలీ సంబురం

జిల్లావ్యాప్తంగా హోలీ సంబురాలు అంబరాన్నంటాయి.. ఆయా మండలాల్లో చిన్నాపెద్దా రంగులు చల్లుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కాలనీల్లో అంతా ఒక్కచోట చేరి నృత్యాలు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



నిజాంసాగర్‌లో చిన్నారుల హంగామా



గాంధారిలో సేవాలాల్ గుడి వద్ద హోలీ సంబురం



కామారెడ్డిలోని మధురానగర్‌లో కామదహనం కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు



పిట్లంలో..



భిక్కనూరులో కామదహనం..



రాంపూర్ తండాలో..



తిర్మలాపూర్‌లో జడకొప్పు వేస్తున్న గ్రామస్తులు



రాజంపేటలో..



దోమకొండలో చిన్నారుల హోలీ సంబురం



మాగి గ్రామంలో హోలీ సంబురాల్లో యువకులు



పాత బాన్సువాడలో సంబురాల్లో మహిళలు



భిక్కనూరులో చిన్నారుల హంగామా



చుక్కాపూర్‌లో..

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు



ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు సమక్షంలో..

బీబీపేట : బీబీపేట మండల బీఆర్ఎస్ నాయకులు ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దోమల సిద్దరాంలు, మీసాల సత్తయ్య, మాణికె ఎల్లం, ఎల్లబోయిన బాలయ్య, బోయిని సత్యంలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సుతారి రమేష్, మహేష్, సలీం, స్వామి తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట(ఎల్లారెడ్డి): లింగంపేట మండల పరిషత్ అధ్యక్షురాలు గరీబున్నిసాబేగం బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో ఆదివారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు సమక్షంలో చేరారు. అలాగే బీఆర్ఎస్ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అట్టెం శ్రీనివాస్ తన అనుచరులు లింగంపేట సొసైటీ డైరెక్టర్లు సీరడి రామలింగం, సత్యం, అయ్యపల్లి సీనియర్ నాయకుడు శంకరప్ప, పార్టీ గ్రామ బిఆర్ఎస అధ్యక్షుడు చల్ల చిన్న మల్లయ్య, శెట్పల్లి అధ్యక్షుడు మన్నె బాలయ్య, శెట్పల్లి, అయ్యపల్లి గ్రామాలకు చెందిన 30 మంది బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస పార్టీ కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్, యూత్ అధ్యక్షుడు సుప్పాల రాజు తదితరులున్నారు.

బాన్సువాడను జిల్లా చేయాలి

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : బాన్సువాడను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని సీఎం రేవంత్ రెడ్డికి టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట భాస్కర్ డిమాండ్ చేశారు. ఆదివారం సీఎంకు బహిరంగ లేఖ రాశారు. అందులో భాగంగా కేవలం 45 కిమీ ఉన్న నిజామాబాద్‌ను వదిలి గత పాలకులు 95 కి.మీ దూరం ఉన్న కామారెడ్డిని జిల్లాగా ప్రకటించారన్నారు. దీని కారణంగా జుక్కల్,బాన్సువాడ నియోజక వర్గ ప్రజలకు దూర భారం పెరుగిందన్నారు. వెటర్నిటీ కళాశాలను ఏర్పాటు చేయాలని, మంజీరా పరివాహక ప్రాంతంలో జరుగుతున్న ఇసుక అక్రమ దోపిడిని అరికట్టేలా చర్యలు తీసుకోవాలని బహిరంగ లేఖ ద్వారా డిమాండ్ చేశారు.

బురుజుల మట్టిని తీసుకెళ్లాలని దండోరా

మద్నూర్(జుక్కల్): మండల కేంద్రంలో పురాతన బురుజుల నుంచి వచ్చే మట్టి అవసరం ఉన్న వారు తీసుకెళ్లాలని జీపీ అధికారులు ఆదివారం దండోరా వేయించారు. మండల కేంద్రంలోని ఇళ్ల చుట్టూ ప్రమాదకరంగా ఉన్న పురాతన బురుజులను కలెక్టర్, ఎమ్మెల్యే ఆదేశాలతో జీపీ అధికారులు జేసీబీల సహాయంతో కూలగోడుతున్నట్లు పంచాయతీ సిబ్బంది పేర్కొన్నారు. మట్టి కావాల్సిన వారు ట్రాక్టర్‌కు రూ. 200 చెల్లించి తీసుకెళ్లాలని కోరారు.

బీజేపీ బూత్ కమిటీల ఎన్నిక



నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని లింగంపల్లి, బొప్పాస్‌పల్లి గ్రామాల్లో 139, 140 బూత్‌లకు బీజేపీ పార్టీ బూత్ కమిటీలను ఆదివారం మండల అధ్యక్షులు సున్నం సాయిలు ఎన్నుకున్నారు. బూత్ కమిటీల అధ్యక్షులుగా సురేందర్, దేవిదాస్‌లను ఏకగ్రీవంగా నియమించామన్నారు. బూత్‌స్థాయిలోనే బీజేపీ పార్టి బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన వెంట నాయకులు మేకల రాములు, హన్మాండ్లు యాదవ్, గంగాధర్ గుప్త, మల్లేష్ తదితరులు ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఎల్లారెడ్డి: పట్టణంలోని మైనార్టీ బాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మసూద్ అహ్మద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఈసీ, సీఈసీ గ్రూపులలో అడ్మిషన్ల కోసం ఆన్‌లైన్‌లో ఈనెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఆధ్యాత్మికం

తిరుపతిలో భజన కీర్తనలు



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని కుప్రియాల్‌లోని కాలభైరవ భజన మండలి సభ్యులు తిరుపతిలో జరిగిన అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమంలో భాగంగా భజన కీర్తనలు ఆలపించారు. రెండు రోజుల పాటు కొనసాగిన భజన కార్యక్రమంలో టీటీడీ ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతి కల్పించినట్లు భజన మండలి అధ్యక్షుడు బాలయ్య తెలిపారు.

కొనసాగుతున్న ఆలయ నిర్మాణం



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని భూంపల్లి గ్రామ స్టేజీ వద్ద అంబరీశుని గుట్టపై ఆలయ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. గర్భగుడితో పాటు ఆలయ ప్రాకారం పూర్తిగా రాతితో చేపడుతున్నారు. నిర్మాణ పనులు తుది దశకు వచ్చినట్లు ఆలయ కమిటీ చైర్మన్ రాజిరెడ్డి తెలిపారు. దాతల నుంచి విరాళాలు సేకరించి నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

వికసించిన మోదుగ



బాన్సువాడ రూరల్ : ప్రకృతిలో పూసే ప్రతి పువ్వుకి, కాసే ప్రతి కాయకి ఓ ప్రత్యేకత ఉంటుంది. వేసవి ప్రారంభం కానుండడంతో అడవిలో చెట్లన్నీ ఆకురాలి మోడుగా మారుతుంటే మోదుగ చెట్టు మాత్రం నిండుగా పూసిన పూలతో చూపరులను ఆకట్టుకుంటుంది. ప్రతి ఏటా హోలి పర్వదినానికి ముందు ఈ చెట్లు విరగబూస్తాయి. అయితే కృత్రిమ రసాయన మందులు రాకముందు పూర్వీకులు మోదుగ పూలను సేకరించి వాటిని ఉడగబెట్టగా వచ్చే రంగును హోలీ పండుగా రోజు చల్లుకునేవారు.

హనుమాన్ స్వాముల పాదయాత్ర



ఆంజనేయస్వామి పల్లకీ సేవలో పాల్గొన్న భక్తులు



పాదయాత్రలో పాల్గొన్న స్వాములు, మహిళలు

నిజాంసాగర్(జుక్కల్): జుక్కల్ మండలంలోని కేంరాజ్ కల్లాలి గ్రామ హనుమాన్ ఆలయం నుంచి ఆదివారం స్వాములు, భక్తులు మిర్జాపూర్ హనుమాన్ ఆలయానికి మహాపాదయాత్ర చేపట్టారు. ఆంజనేయస్వామి మాలలు ధరించిన స్వాములు ప్రతీ ఏటా మిర్జాపూర్ హనుమాన్ ఆలయానికి పాదయాత్ర చేస్తున్నారు. దిండి పాదయాత్రకు చుట్టు ప్రక్క గ్రామాల హనుమాన్ స్వాములు, ప్రజలు, మహిళలు తరలివచ్చి పాదయాత్రలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కేంరాజ్ కల్లాలి మాజీ సర్పంచ్ రమేష్‌దేశాయ్, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

కరడ్‌పల్లి రోడ్డును బాగు చేయించండి



తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండలంలోని కన్‌కల్-కరడ్‌పల్లి అధ్వానంగా తయారైన రోడ్డును బాగు చేయించాలని పలు గ్రామాల ప్రయాణికులు కోరుతున్నారు. కన్‌కల్ గ్రామం నుంచి కరడ్‌పల్లి వరకు ఉన్న రోడ్డులో గంతలు ఏర్పడ్డాయి. కొన్నేళ్ల క్రితం వేసిన రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. దీంతో రోడ్డు గుంతలమయంగా మారింది. ప్రతిరోజు ఈ రోడ్డుపై వెళ్లే ప్రయాణికులు, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రోడ్డుపై తాడ్వాయి, కరడ్‌పల్లి, కన్‌కల్, దేమికలాన్,ఎర్రాపహాడ్, లింగంపల్లి, జనగాం, జువ్వాడ తదతర గ్రామాలకు చెందిన ప్రయాణికులు వెళ్తుంటారు. రాత్రి వేళలో ఈ రోడ్డుపై వెళ్లాలంటే వాహ దారులు భయపడుతున్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని శ్రీ వాణి విద్యాలయం పాఠశాలలో 40వ వార్షికోత్సవ వేడుకలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాదారి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వంకాయల రవి, ఎంపీటీసీ బీరయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, విండో చైర్మన్ కమలాకర్ రావు, పాఠశాల కరస్పాండెంట్ సువర్ణరాణి గంగారెడ్డి, ప్రిన్సిపాల్ హన్మంతు రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వాములకు పండ్లు పంపిణీ

బిచ్కుంద(జుక్కల్) : హనుమాన్ స్వాములకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ ముస్లిం నాయకుడు మహ్మద్ అజీం పాషా పండ్లు పంపిణీ చేశారు. జుక్కల్ మండలంలో కేంరాజ్ కాల్లాలికి నుంచి హనుమాన్ స్వాములు, భక్తులు మద్నూర్ మండలం మిర్జాపూర్ మనుమాన్ మందిరాకి పాదయాత్రతో బయలు దేరారు. స్వాములకు షేకాపూర్ గేటు వద్ద మహ్మద్ అజీం పాషా, షేఖాపూర్ ముస్లింలు భక్తులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం స్వాములకు సన్మానించారు. కల్లాలి మాజీ సర్పంచ్ రమేష్ దేశాయి తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్(జుక్కల్): మద్నూర్ మండలంలోని లచ్చన్ గేట్ వద్ద ఆదివారం హనుమాన్ స్వాములకు కాంగ్రెస్ మైనారిటీ నేత అజీమ్‌పటేల్ పండ్లను పంపిణీ చేశారు.



స్వాములకు పండ్లు పంపిణీ చేస్తున్న ముస్లింలు

సంక్షిప్తం

ఆర్థికసాయం అందజేత

లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని కొర్పోల్ గ్రామానికి చెందిన ఆయిలేని శైలజ అనే విద్యార్థిని పటాన్‌చెరువులో నర్సింగ్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థికి తన తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి బాగాలేనందున హెల్పింగ్ బ్రిడ్జి ఫర్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఆదివారం ఆర్థికసాయం అందజేశారు. సంస్థ ప్రతినిధులు కృష్ణాకర్ రావు, తోట సాయిలు, రజినీకాంత్‌గౌడ్ తదితరులున్నారు.

వాహనాల తనిఖీ

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని కామారెడ్డి-ఎల్లారెడ్డి ప్రధాన రహదారిలో ఆదివారం పోలీసుల ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. పెండింగ్ చలానాలను వసలూ చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు, హోంగార్డులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

రాజంపేట : మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన కొమ్ము పాపయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. స్థానిక నాయకులు ద్వారా సమాచారం తెలుసుకున్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ బాధిత కుటుంబానికి ఫౌండేషన్ ద్వారా రూ. 5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.

పంటనష్ట పరిహారం ఇప్పించాలి



తాడ్వాయి (ఎల్లారెడ్డి) : మండలంలోని తాడ్వాయి, బ్రహ్మాజీవాడి, ఎర్రాపహాడ్, చిట్యాల, సంతాయి పేట్, కృష్ణాజీవాడి, ఎండ్రియాల్ తదితర గ్రామ శివారులో వేసిన మొక్క జొన్న, గోధుమ, కూరగాయ పంటలు నేలకొరిగాయి. మండలంలో సుమారు రెండువేల ఎకరాల్లో చేతికి వచ్చిన మొక్కజొన్న నేల కొరిగింది. ప్రభుత్వం స్పందించి వ్యవసాయాధికారులచే పంటలను పూర్తి స్థాయిలో సర్వే చేయించి నష్టపరిహారం ఇప్పించాలని రైతులు కోరుతున్నారు.

26న మండల సమాఖ్య సమావేశం

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ఈనెల 26వ తేదీన మండల సమాఖ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఐకేపీ ఏపీఎం రవీందర్ తెలిపారు. ఉదయం 10 గంటలకు మండల సమాఖ్య అధ్యక్షురాలు యశోదబాయి అధ్యక్షతన ఈ సమావేశం ప్రారంభమవుతుందని సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల గ్రామ సంఘాల అధ్యక్షురాలు, సీసీలు, సిబ్బంది సకాలంలో హాజరు కావాలని కోరారు.

చిన్నమల్లారెడ్డిలో ఎన్ఎస్ఎస్ శిబిరం

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీకళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శని, ఆదివారాల్లో చిన్నమల్లారెడ్డిలోని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ సీఆర్ అన్నపూర్ణ ఒక ప్రకటనలో తెలిపారు. స్వచ్ఛభారత్, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించినట్లు ఆమె పేర్కొన్నారు. సమన్వయకర్త ఎం.రామలక్ష్మి, అధ్యాపకులు లావణ్య, రమేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.